

21న ఉచిత కంటి ఆపరేషన్ శిబిరం

ప్రజాశక్తి -మామిడికుదురు

మామిడికుదురు అంజు కంటి ఆసుపత్రి ఆవరణలో ఈ నెల 21న స్విట్జర్లాండ్ విజన్ పర్ ఆల్ వారి సహకారంతో ఉచిత కంటి ఆపరేషన్ శిబిరం ఏర్పాటు చేసినట్లు డవలప్మెంట్ మేనేజర్ పల్లి స్వామి వందనం మంగళవారం ఒక ప్రకటన లో తెలిపారు. అంతర్జాతీయ కంటి వైద్య నిపుణులు డాక్టర్ తేజ, విజన్ పర్ ఆల్ ప్రతినిధి డాక్టర్ ఆంద్రీ మెర మెన్డ్ గ్లకోమా స్పెషలిస్ట్ వారి ఆధ్వర్యంలో కంటి వైద్య శిబిరం, కంటి శుక్లం ఆపరేషన్ చేస్తారన్నారు. జిల్లాలో వృద్ధాప్యలో వచ్చు కంటి శుక్లం ఆపరేషన్ ఉచితంగా చేయించుకునుటకు ఆధార్ కార్డు ద్వారా నమోదు చేయించు కోవాలన్నారు. పేదలకు ఉచితంగా కంటి లోపల అద్దం వేసే పద్ధతిలో కంటి శుక్లం (కేటరాక్ట్) (పువ్వు)ఆపరేషన్ చేయించుకొనుటకు అదే రోజు పేరు నమోదు చేసుకోవాలన్నారు. మరిన్ని వివరాలకు ఫోన్ నంబర్లను 83338 51155,99082 66668 సంప్రదించాలన్నారు.

స్వేచ్ఛగా ఎన్నికలు నిర్వహించాలి

▸ జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా

ప్రజాశక్తి-అమలాపురం

పార్లమెంట్, అసెంబ్లీ ఎన్నికలు స్వేచ్ఛాయుత వాతావరణంలో నిష్పక్షపాతంగా మార్గదర్శకాలు ప్రకారం ఎటువంటి పొరపాట్లకు తావు లేకుండా నిర్వహించాలని ఎన్నికల సంఘం ఆదేశించిందని జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా రిటర్నింగ్ అధికారులకు సూచించారు మంగళవారం రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి ముఖేష్ కుమార్ మీనా 26 జిల్లాల కలెక్టర్లు, జాయింట్ కలెక్టర్లు, రిటర్నింగ్ అధికారులతో తాడేపల్లి నుంచి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలును అనుసరించి ప్రభుత్వ, పబ్లిక్, ప్రయివేటు బహిరంగ ప్రాంతాల్లో హోర్డింగ్స్, కటౌట్లు వివిధ ప్రసార సామగ్రిని తొలగించాలని, ఇవిఎంల ర్యాం డమైజేషన్, పోలింగ్ సిబ్బంది శిక్షణలు సెక్షన్ 171 ప్రకారం ప్రవర్తనా నియమావళి అమలు ప్రతికూల వార్తలపై తీసుకోవాల్సిన చర్యలు సి విజిల్ యాప్ ద్వారా వచ్చిన ఫిర్యాదులను సకాలంలో పరిష్కారం, ఇత్యాది అంశాలపై జిల్లా కలెక్టర్లకు దిశా నిర్దేశం చేసి అవగాహన పెంపొందించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల ప్రవర్తన నియమాలు ప్రకారం రాజకీయ పార్టీల ప్రకటనలను బహిరంగ ప్రదేశాల్లో కటౌట్లు, హోర్డింగులు ద్వారా ఉన్నట్లయితే వాటిని గుర్తించి వెంటనే తొలగించాలని ఆదేశించారు. ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలు ప్రకారం జెండాలు బ్యానర్లు ఉండాలని ఆయన స్పష్టం చేశారు. ఫ్లయింగ్ స్క్వాడ్లు స్టాటిస్టిక్స్ సర్వేలన్స్ టీములు మెగా వ్యవస్థ ను పటిష్టంగావించి డబ్బు, మద్యం, గిఫ్ట్ ఆర్టికల్స్ బల్కుగా రవాణా కాకుండా ఆధారాలు చూపని నిధులను నియమావళి ప్రకారం సీజ్ చేయాలని ఆదేశించారు. మొదటి, రెండవ ఇవిఎం ర్యాండమైజేషన్ అనంతరం పోలింగ్ కు ఇవిఎంలను సన్నద్ధం చేయాల న్నారు.


వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న కలెక్టర్, ఇతర ఉన్నతాధికారులు

అసెంబ్లీ నియోజకవర్గంలో 16 మందికి మించి అభ్యర్థులు పోటీలో ఉంటే రెండవ బ్యాలెట్ యూనిట్‌ను సిద్ధం చేయాలన్నారు. ప్రతికూల వార్తలను ప్రతిరోజు ఉదయం గుర్తించి తగు చర్యలు చేపట్టాలన్నారు. సి విజిల్ యాప్ ద్వారా వస్తున్న ఫిర్యాదు లను 100 నిమిషాల్లో పరిష్కరిం చాలని ఆదేశించారు. గోడల మీద రాతలు పోస్టర్లు ద్వారా ప్రచారం నిషిద్ధమని ఆయన స్పష్టం చేశారు. ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు ప్రలోభాలకు ఓటర్లను గురి చేస్తే ఆ యొక్క ప్రలోభాలకు గురి చేసే చిత్రాలను వీడియోలను లొకేషన్ ను యాప్ లో పొందుపరిచి సమర్పిస్తే అధికారులు వెంటనే తగు చర్యలు చేపడతారన్నారు. స్వీప్ కార్యక్రమాల ద్వారా ఓటర్లలో చైతన్యం తీసుకు రావాలని అందుకు రంగోలి వాకర్స్ అసోసియేషన్ ద్వారా టీషర్టు పై ఓటర్ లెన్స్ చైతన్యపరిచే రీతిలో ఓటింగ్ నినాదాలు ముద్రించి విస్తత ప్రచారం కల్పించాలన్నారు గాలిపటాల ఉత్సవం ద్వారా ప్రచార కార్యక్ర మాలు పెద్ద ఎత్తున చేపట్టి ఓటింగ్ శాతాన్ని పెంచాలన్నారు. ప్రవర్తన నియమాలు ఉల్లంఘనలపై ఎప్పటికప్పుడు చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆయన స్పష్టం చేశారు.

ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్. నుపూర్ అజయ్, రాజోలు రిటర్నింగ్ అధికారులు, ముమ్మిడివరం రిటర్నింగ్ అధికారి మదన్ మోహన్ రావు, పి.గన్నవరం ఆర్ఒ శ్రీరామచంద్రమూర్తి, రామచంద్రపురం ఆర్ఒ ఎస్ .సుధా సాగర్, కొత్తపేట ఆర్ఒ ఎస్‌వివి.సత్యనారాయణ, అమలాపురం ఆర్ఒ జి.కేశవర్ధన్ రెడ్డి, మండపేట ఆర్ఒ డి.ఎల్లారావ్, అమలాపురం పార్లమెంట్ సహాయ రిటర్నింగ్ అధికారి ఎం.ఝాన్సీ రాణి, డిఆర్‌డిఎ పీడీ వి.శివశంకర్ ప్రసాద్, జిల్లా నీటి యాజమాన్య సంస్థ పిడి ఎస్ మధుసూదన్ తదితరులు పాల్గొన్నారు.

కూటమి ఎంపీ అభ్యర్థులు ఎవరు..?

▸ కాకినాడ బరిలో జనసేన అభ్యర్థి ఉదయ్ శ్రీనివాస్
▸ పొత్తులో రాజమహేంద్రవరం కోరుతున్న బిజెపి
▸ అమలాపురంపై కొనసాగుతున్న ఉత్కంఠ

ప్రజాశక్తి - కాకినాడ ప్రతినిధి

ఎన్నికల షెడ్యూల్ విడుదల కావడంతో అన్ని పార్టీలు పార్లమెంట్ అభ్యర్థుల ఎంపికపై పూర్తిగా దృష్టి సారించాయి. ఇప్పటికే వైసిపి ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో మూడు స్థానాలకు అభ్యర్థులను ఖరారు చేసింది. కాకినాడ నుంచి చలమలశెట్టి సునీల్, అమలాపురం నుంచి మాజీ ఎంఎల్ఎ రాపాక వరప్రసాద్, రాజమహేంద్రవరం నుంచి డాక్టర్ గూడూరి శ్రీనివాస్ పేర్లను ప్రకటించింది. అయితే కూటమి అభ్యర్థుల ఎంపికపై పార్టీ అధిష్ఠానాలు ఇంకా కసరత్తులు చేస్తున్నాయి. కాకినాడ ఎంపీ స్థానానికి తంగేళ్ల ఉదయ్ శ్రీనివాస్‌ను ఉమ్మడి అభ్యర్థిగా పోటీ చేయనున్నట్లు జనసేన అధినేత పవన్ కళ్యాణ్ మంగళవారం ప్రకటించారు. ఇక అమలాపురం, రాజమహేంద్రవరం అభ్యర్థులపై ఒక అవగాహనకు వచ్చినప్పటికీ అధికారిక ప్రకటన మాత్రం రాలేదు. టిడిపి, జనసేన, బిజెపి ఆచి తూచి అడుగులు వేస్తున్నట్లు తెలుస్తోంది.

మెజార్టీ అసెంబ్లీ స్థానాలకు అభ్యర్థులను ప్రకటించిన టిడిపి ప్రస్తుతం ఎంపీ అభ్యర్థులపై కసరత్తు చేస్తోంది. మంగళవారం టిడిపి ఎంపీ అభ్యర్థుల జాబితా విడుదల చేస్తారని ప్రచారం జరిగినా మళ్లీ వాయిదా పడింది. రెండు మూడు రోజుల్లో స్పష్టత వచ్చే అవకాశం కనిపిస్తోంది. పొత్తులో భాగంగా రాజమహేంద్రవరం నుంచి బిజెపి అభ్యర్థిగా దగ్గుబాటి పురందేశ్వరి పోటీ చేయనున్నట్లు కూటమి నేతలు చెబుతున్నారు. అయితే అధికారికంగా ప్రకటన మాత్రం విడుదల కాలేదు. వాస్తవానికి ఆమె విశాఖ పట్నం నుంచి బరిలో ఉండాలని భావిస్తుండగా కేంద్ర నుంచి పిలుపు వచ్చింది. బుధవారం బిజెపి ముఖ్య నేతలు సమావేశం కానున్నారు. ఈ నేపథ్యంలో పురం దేశ్వరి కూడా ఢిల్లీలోనే ఉన్నారు. సమావేశం తర్వాత ఆమె రాజమహేంద్రవరం నుంచి బరిలో దిగుతారనే ప్రకటన వెలువడే అవకాశాలు కన్పిస్తున్నాయి.


కాకినాడ అభ్యర్థి ఉదయ్ శ్రీనివాస్‌తో పవన్‌కళ్యాణ్

అమలాపురం ఉమ్మడి అభ్యర్థిగా టిడిపి నేత, లోక్‌సభ ఇన్‌ఛార్జ్ గంటి హరీష్ పోటీ చేసే అవకాశాలు ఉన్నాయి. రాష్ట్రవ్యాప్తంగా కీలక స్థానాలను టిడిపి ప్రకటించినప్పటికీ ఇక్కడ అభ్యర్థిని అధికారికంగా ఇంకా ప్రకటించలేదు. అందుకు అనేక కారణాలు న్నాయి. మాజీ ఎంపీ ఎజెవి. బుచ్చిమహేశ్వరావు కుమార్తె డాక్టర్ సత్యశ్రీ, ప్రముఖ పారిశ్రామికవేత్త డాక్టర్ యాతాటి రమేష్ బాబు కూడా ఈ స్థానానికి పోటీ పడుతున్న నేపథ్యమే ఈ సందిగ్ధతకు కారణంగా తెలుస్తోంది. వైసిపిపై పూర్తి వ్యతిరేకత ఉన్న నేపథ్యంలో రాపాక వరప్రసాద్‌ను ఢీకొట్టే అభ్యర్థిని ఎంపిక చేయాలని టిడిపి భావిస్తుంది. డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లావ్యాప్తంగా ఆయా సామాజిక వర్గాల ఓట్లను రాబట్టుకునేందుకు కూటమి ప్రయత్నం చేస్తోంది. ఈ నేపథ్యంలోనే ఇక్కడ అభ్యర్థి ఎంపికపై ఆచితూచి అడుగులు వేస్తున్నట్లు సమాచారం. అమలాపురం పార్లమెంటు అభ్యర్థిని ఖరారు చేసిన తర్వాత అమలాపురం, పి.గన్నవరం అసెంబ్లీ స్థానాల అభ్యర్థులను కూడా త్వరలోనే ప్రకటించే అవకాశం కనిపిస్తుంది. అభ్యర్థుల ఎంపికపై వైసిపి దూకుడుగా ఉన్నప్పటికీ కూటమి స్థానాల ఖరారుపై ఇంకా స్పష్టత రాకపోవడంతో టిడిపి, జనసేన శ్రేణుల్లో కొంత నిరాశ, నిస్పృహలు నెలకొన్నాయి. ఇప్పటికే ఎన్నికల షెడ్యూల్ ప్రకటించిన నేపథ్యంలో ప్రత్యర్థి అభ్యర్థులు ఎన్నికల ప్రచారాన్ని ముమ్మరం చేశారు. దీంతో కూటమి అభ్యర్థులపై త్వరితగతిన స్పష్టత నివ్వాలని టిడిపి, జనసేన శ్రేణులు ఎదురుచూస్తున్నాయి.

ఎన్నికల నియమావళిపై అవగాహన

ప్రజాశక్తి-అంబాజీపేట

అంబాజీపేట మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఇంచార్జ్ ఎంపిడిఒ లక్ష్మి అధ్యక్షతన మంగళవారం విఆర్ఒలకు అవగాహనా కార్యక్రమం జరిగింది. ఇఆర్ఒ, జెడ్‌పి సిఇఒ ఎ.శ్రీరామచంద్రమూర్తి పాల్గొని మాట్లాడుతూ ఎన్నికల నియమావళిని ప్రతి ఒక్కరూ బాధ్యతతో అమలు చేయాలన్నారు ఎన్నికల కోడ్ లో భాగంగా ఫ్లెక్సీలు తొలగింపు, విగ్రహాలపై క్లాత్‌తో కట్టడాలు, పూర్తిస్థాయిలో నిర్వహించాలన్నారు. రాజకీయ నాయకులు గ్రామాల్లో డబ్బులు పంపిణీ వంటి జరిగితే వెంటనే పూర్తిస్థాయి సమాచారం గంటన్నర సమయంలో ఇసికి తెలియపరచాలన్నారు. ఎన్నికల కోడ్ నిబంధనలు పాటిస్తూ విధులను నిర్వహి ంచాలని అన్నారు. ఈ కార్య క్రమంలో తహ శీల్దార్ ఎ.విమల కుమారి, డిటి పి.నాగ పద్మలత, ఆర్ఐ ఇబ్ర హీం, విఆర్ఒలు, బిఎలఒలు పాల్గొ న్నారు.


సమావేశంలో పాల్గొన్న సిఇఒ శ్రీరామచంద్రమూర్తి

మగటపల్లిలో పలువురికి వైద్యపరీక్షలు

ప్రజాశక్తి -మామిడికుదురు

మగటపల్లిలో మంగళవారం లూటుకుర్రు పిహెచ్‌సి ఆధ్వర్యంలో ఆరోగ్య సురక్ష వైద్య శిబిరం నిర్వహించారు వైద్యాధి కారులు డాక్టర్ ఎంవి.సత్యం, డాక్టర్ అనూష, రామకృష్ణ, నిఖిల్ వైద్య పరీక్షలు నిర్వహిం చారు. అనంతరం అవసరమైయిన వారికి మందులు అందజేశారు. సర్పంచ్ సూరి సెట్టి లక్ష్మీ చంటి బాబు, సూరి సెట్టి బాబీ, కార్యదర్శి పట్టిలింగం ఏర్పాట్లు పర్య వేక్షించారు.


సమావేశంలో కార్యకర్తలతో మాట్లాడుతున్న గుత్తుల సూర్యనారాయణ

ఎన్నికల్లో పోటీకి సిద్ధమవుతున్న 'గుత్తుల'

ప్రజాశకి-రామచంద్రపురం

నియోజకవర్గం నుంచి 8 సార్లు ఎంఎల్‌ఎగా పోటీ చేసిన గుత్తుల సూర్యనారాయణ బాబు 2024 ఎన్నికలకు సిద్ధమవుతున్నారు. ఈ నేపథ్యంలో ఆయన మంగళవారం నియోజకవర్గ కార్యకర్తలతో సమావేశం ఏర్పాటు చేశారు. ఇప్పటివరకు ఆయన టిడిపి, కాంగ్రెస్ పార్టీ, బిజెపిల్లో పని చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2024 ఎన్నికల్లో పార్టీ టిక్కెట్ ఆశిస్తున్నానని లేనిపక్షంలో ఇండిపెండెంట్ గా పోటీ చేస్తానని తెలిపారు. తనకు టిడిపి అధిష్టానంతో ఉన్న అనుబంధంతో తిరిగి సీటును ఆశించానని, సీటు రాకుంటే ఇండిపెండెంట్‌గా పోటీలో దిగుతానని వివరించారు. తన వెనక ఉండి నడిపించిన అభిమానులకు కార్యకర్తలకు ఈ సందర్భంగా ఆయన కతజ్ఞతలు తెలిపారు. ప్రస్తుతం పోటీ పడుతున్న అభ్యర్థుల్లో ఒకరు అమలాపురం నుంచి వలస వస్తున్నారని, మరొకరు వారసత్వ రాజకీయాల నుంచి వస్తున్నారని తాను ప్రజాభిమానంతో ముందుకు వెళ్తానని అభిమానులు, కార్యకర్తలలకు వివరించారు. సమావేశానికి కె. గంగవరం, కాజులూరు, రామచంద్రపురం మండలాల నుంచి అభిమానులు, కార్యకర్తలు హాజరయ్యారు.

కార్టూ'నిజం'



దానికి ఆ గ్రూప్ వాళ్లు ఒప్పుకోవడం లేద్సార్..!!

వెంకటరామయ్య సేవలు అభినందనీయం



ఉద్యోగ విరమణ చేసిన వెంకటరామయ్యకు సత్కారం, పాల్గొన్న కుటుంబసభ్యులు తదితరులు

ప్రజాశక్తి-మండపేట

మండలంలోని ద్వార పూడిలోని జడ్.మేడపాడు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘానికి ముఖ్య కార్యనిర్వహణ అధికారి తోట వెంకట రామయ్య అందించిన సేవలు అభినందనీయమని పలువురు వక్తలు పేర్కొన్నారు. మంగళవారం గ్రామంలోని ప్రైవేట్ కన్వెన్షన్ హాల్లో రామయ్య ఉద్యోగ విరమణ కార్యక్రమానికి ఎంఎల్‌సి తోట త్రిమూర్తులు, గ్రామ సర్పంచ్ ఈతకోట కిన్నెర, డిసిసిబి ఛైర్మన్ ఆకుల వీర్రాజు, డిసిసిబి సిఇఒ ఆర్‌వి.నరసింహారావు, జిల్లా సహకార అధికారి మురళీకష్ణ, జిల్లా సహకార ఆడిట్ అధికారి రాధాకృష్ణ, సిఐటియు జిల్లా కార్యదర్శి కె.కృష్ణవేణి తదితరులు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ గత 38 సంవత్సరాల్లో సంఘాన్ని అభివద్ధి పథంలో నడిపించిన ఆయన పలువురికి ఆదర్శమన్నారు. తొలుత వెంకట్రామయ్య దంపతులను పూలమాలతో ఘనంగా సత్కరించి మెమెంటోలు బహూకరించారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు, గ్రామ, యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించిన పొన్నాడ

ప్రజాశక్తి-కాట్రేనికోన


ముమ్మిడివరం నియోజకవర్గ అసెంబ్లీ వైసిపి అభ్యర్థి పొన్నాడ వెంకట సతీష్ కుమార్ ఎన్నికల ప్రచారాన్ని మంగళవారం ప్రారంభించారు. బుధవారం ఆయన కాట్రేనికోన గ్రామదేవత మావుళ్ళమ్మ ఆలయంలో పూజలు నిర్వహించారు. అనంతరం స్థానిక కిరాణా వ్యాపారి గ్రంధి శ్రీనివాస్ వద్దకు వెళ్లి వచ్చే ఎన్నికల్లో తనకు ఓటు వేయాలని కోరారు. గత ఎన్నికల సమయంలో మావుళ్ళమ్మ ఆలయంలో పూజలుచేసి ప్రచారం ప్రారంభించి శ్రీనివాస్ ను ఓటు అడిగారు ఆ ఎన్నికలలో పొన్నాడ విజయం సాధించారు. ఇప్పుడు కూడా అదే సెంటిమెంటు కొనసాగించారు. ఈ ప్రచారంలో భాగంగా కాట్రేనికోన నుంచి చెయ్యేరు, మహిపాల చెరువు మీదుగా ముమ్మిడివరంలోని ఎయిమ్స్ కళాశాల వరకూ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో ఎంపిపి పాలెపు లక్ష్మి ధర్మారావు, జెడ్‌పిటిసి సభ్యుడు నేల కిషోర్ కుమార్, పార్టీ మండల కన్వీనర్ నల్ల నరసింహమూర్తి, నడింపల్లి సూరిబాబు, సంసాని నాగేశ్వరరావు, నాది సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.


కాట్రేనికోనలో ఎన్నికల ప్రచారం చేస్తున్న వైసిపి ఎంఎల్ఎ అభ్యర్థి పొన్నాడ

కాంగ్రెస్ పార్టీ విస్తృత స్థాయి సమావేశం

ప్రజాశక్తి-ముమ్మిడివరం

నగర పంచాయతీ పరిధిలోని స్థానిక అంబేద్కర్ కన్వెన్షన్ హాలు నందు మంగళవారం మండల పార్టీ అధ్యక్షుడు దివి వెంకన్న బాబు అధ్యక్షతన నియోజకవర్గ స్థాయి పార్టీ విస్తత సమావేశం జరిగింది. పిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ జంగా గౌతమ్ ముఖ్య అతిథిగా పాల్గొని నియోజకవర్గ టికెట్ ఆశిస్తున్న ఆశావహులు మరియు కార్యకర్తల నుద్దేశించి మాట్లాడుతూ ఎపికి ప్రత్యేక హోదా అమలు చేయాలన్నా, రాష్ట్రం అన్ని రంగాల్లోనూ అభివృద్ధి సాధించాలన్నా కేంద్రంలో, రాష్ట్రం లోనూ కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకువచ్చేలా ప్రతి కార్యకర్త కష్టపడి పని చేయాలన్నారు. ముమ్మిడివరం నియో జకవర్గం నుంచి ఏడుగురు ఆశావహులు ఉన్నా, వీరిలో ఎవరికి టిక్కెట్ వచ్చినా అభ్యర్థి విజయానికి కలిసికట్టుగా పని చేయాల న్నారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షు డు కామన ప్రభాకర రావు, నియోజకవర్గ కన్వీనర్ గెడ్డం సురేష్ బాబు, నాయకుడు పెన్మత్స జగ్గపరాజు, వడ్డీ నాగేశ్వర రావు, అయితాబత్తుల పండు బాబు, వంటెద్దు బాబి తదితరులు పాల్గొన్నారు.


సమావేశంలో పాల్గొన్న జంగా గౌతమ్ తదితర నాయకులు


అన్నదానంలో పాల్గొన్న భక్తులు

వేగాయమ్మపేటలో 5వేల మందికి అన్నదానం

ప్రజాశక్తి-రామచంద్రపురం

మండలంలో వేగాయమ్మ పేట లో మంగళవారం అయిదువేల మందికి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఇక్కడ గల ఆంజనేయ స్వామి ఆలయ ఎనిమిదో వార్షికోత్సవం సందర్భంగా సాంస్కృతిక కార్య క్రమాలు ఏర్పాటు చేశారు. అనంతరం అన్న దాన కార్యక్రమం నిర్వహించారు. వ్యవస్థా పకులు గుండుపల్లి మధు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి వేగాయమ్మపేట, ఎర్రపోత వరం, శివల, ద్రాక్షారామ, అద్దం పల్లి గ్రామా ల నుంచి యాత్రికులు విచ్చేశారు. పలువురు ప్రముఖులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

కరాటే పోటీల్లో 'దీప్తి' విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి -మామిడికుదురు


జాతీయ స్థాయి పోటీల్లో ప్రతిభ చూపిన సాయి దీప్తి విద్యార్థులు

నందిగామలో ఈ నెల 18న జరిగిన జాతీయ స్థాయి కుంగ్ పూ, కరాటే ఓపెన్ ఛాంపియన్ షిప్‌లో నగరం సాయి దీప్తి పాఠశాలకు చెందిన విద్యార్థులు ప్రథమ స్థానంలో నిలిచారని ప్రధానో పాధ్యాయురాలు గుబ్బల మౌనిక మంగళవారం చెప్పారు. విద్యార్థులు కొంబత్తుల రోషణ్, ఆకుమర్తి నవినాష్, మడిమెట్ల అభిషేక్, ఉండ్రాజవరపు పూజశ్రీ, జక్కంపూడి నాగ శ్రీకర్, బిక్కిన రేష్మా మన్మిత, చింతా కళ్యాణి, శీలం కార్తిక్ వెంకట సౌహి, తాడి వర్ధబాబు ప్రతిభ చాటారని తెలిపారు. స్థానిక టైగెర్స్ కుంగ్ పూ, కరాటే మాస్టారు మట్టా శ్రీను శిక్షణలో, జాతీయ స్థాయిలో మొదటి స్థానంలో రాణించిన విద్యార్థులను, వారిని ప్రోత్సాహిస్తున్న సిబ్బం దిని దీప్తి విద్యా సంస్థల అధినేత డివివి.సత్యనారాయణ, ప్రిన్సిపల్ జక్కం పూడిశివప్రసాద్, పిఇటి బొమ్మిడి ధర్మ అభినందించారు.

'రాజకీయ పబ్బం కోసమే సంఘాల ఏర్పాటు'

ప్రజాశక్తి-మండపేట


కొంతమంది వ్యక్తులు ఎమ్ఆర్‌పిఎస్ సంఘాలు పెట్టి రాజకీయ పబ్బం గడుపుకోవాలని చూస్తున్నారని ఎమ్మార్పీ జిల్లా వర్కింగ్ కమిటీ ప్రెసిడెంట్ దూలి జయరాజు, ఎమ్ఆర్‌పిఎస్ జిల్లా అధికార ప్రతినిధి నేదునూరి రాజేష్, ఎంఇఎఫ్ రాష్ట్ర కార్యదర్శి డోకుబుర్ర రాజబాబు, ఎమ్ఆర్‌పిఎస్ రాష్ట్ర సోషల్ మీడియా ఇన్‌ఛార్జి గాలింకి నాగేశ్వరరావు, టిడిపి ఎస్‌సి సెల్ టౌన్ అధ్యక్షుడు మోరంపూడి సుబ్రహ్మణ్యంలు ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళవారం స్థానిక మహజన సోషలిస్టు పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ చంద్రబాబు హయాంలోనే మాదిగలకు మేలు జరిగిందన్నారు. ఆయన ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు మాదిగలకు 22 వేల ఉద్యోగాలు భర్తీ అయ్యాయని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఎస్‌సి వర్గీకరణ అంశాన్ని సుప్రీం కోర్టు వరకు తీసుకెళ్లి తమకు అనుకూలంగా తీర్పు వెలువరించడానికి దోహదం చేసిన ప్రధాని నరేంద్ర మోడీ కూడా టిడిపి, జనసేన కూటమితోనే చేతులు కలిపారన్నారు. ఈ నేపథ్యంలో మన మద్దతు కూడా తెలియజేస్తే మోడీని గౌరవించినట్టు అవుతుందన్నారు. ఈ సమావేశంలో షేక్ నబి, అనసూరి విజయ్ కుమార్ పాల్గొన్నారు.

శిశువు మృతితో ఆందోళన

డాక్టర్ నిర్లక్ష్యమే అంటున్న కుటుంబ సభ్యులు

ప్రజాశక్తి- రాజోలు

శిశువు మృతి చెందడంతో కుటుంబ సభ్యులు రాజోలు ఆసుపత్రి వద్ద మంగళవారం ఆందోళనకు దిగారు. వైద్యురాలి నిర్లక్ష్యం వల్లే చనిపోయిందంటూ ఆరోపించారు. వైద్యులు, బాధితుల వివరాలమ మేరకు... సఖినేటిపల్లి మండలం అంతర్వేది పాలేనికి చెందిన కుడుపూడిరాజేశ్వరి ఐదురోజుల క్రితం ప్రసవం కోసం రాజోలు ప్రభుత్వ ఆసుపత్రిలో చేరింది. అప్పటి నుంచి వైద్యుఉ ఇంజక్షన్లు ఇస్తూ పర్యవేక్షణలో ఉంచారు. మంగళవారం ఉదయం పరిస్థితి విషమంగా ఉందని కాకినాడ ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లాలని వైద్యులు చెప్పడంతో ఆందోళన చెందిన బంధువులు డాక్టర్‌ను నిలదీశారు. గర్భంలోనే శిశువు మరణించిందని, తల్లికి కూడా ప్రమాదం ఉందని చెప్పడంతో ఆందోళన చెందారు. దీంతో కుటుంబ సభ్యులు వెంటనే ఆసుపత్రి సూపరింటెండెంట్ అప్పారి సూర్యనారాయణ కలిసి మాట్లాడారు. గర్భిణికి వెంటనే ఆపరేషన్ చేయాలని వైద్యురాలని ఆదేశించారని తెలిపారు. దీనికి ఆమె నిరాకరించిందన్నారు. దీంతో వారు ప్రయివేటు ఆసుపత్రిని ఆశ్రయించారు.. కుటుంబ సభ్యులు వారి బంధువులు వైద్యురాలపై తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యకంచేశారు. వైద్యురాలపై కఠినంగా చర్యలు తీసుకోవాలని ఆందోళనకు దిగారు. దీనిపై సూపరింటెండెంట్ అప్పారి సూర్యనారాయణ వివరణ కోరగా ఈనెల 14న కుడుపూడి రాజేశ్వరి ఆసుపత్రిలో చేరిందన్నారు. రాజేశ్వరికి ముందుగా ఆపరేషన్ జరిగిందని.. నొప్పులు తగ్గించడానికి ఇంజక్షన్‌ను వైద్యురాలు ఇచ్చిందన్నారు. అబ్జర్వేషన్ లో ఉంచి చికిత్స అందించారన్నారు. మంగళవారం ఉదయం బేబీ హార్ట్ బీట్ లేదన్నారు. దీంతో స్కానింగ్ తీసి చూడగా బేబీ మృతి చెందినట్టు వైద్యురాలు తెలిపారన్నారు.. వెంటనే కాకినాడ ప్రభుత్వ ఆసుపత్రికి సిఫార్సు చేశామన్నారు.


చనిపోయిన శిశువు


చికిత్స పొందుతున్న రాజేశ్వరి


పీచు బొమ్మలు పరిశీలిస్తున్న లేపాక్షి మేనేజర్

పీచు బొమ్మల కొనుగోలుకు ప్రతిపాదనలు

ప్రజాశక్తి -మామిడికుదురు

ఆక్సిజన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నాబార్డ్ వారి సహకారంతో పాశర్లపూడిలోగ్రామ దుకాణ్ కొబ్బరి పీచు బొమ్మల షాపును కాకినాడ లేపాక్షి మేనేజర్ వీరబాబు మంగళవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న రోజుల్లో రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న లేపాక్షి సంస్థల ద్వారా కోనసీమ కొబ్బరి పీచు బొమ్మల కొనుగోలు చేయడం కొరకు ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్నామని తెలియజేశారు. కొబ్బరి పీచు బొమ్మల అమ్మకాలు పెరిగితే గ్రామాల్లో ఉండే మహిళలకు మరింత ఉపాధి పెరుగుతుందని అన్నారు. దీంతో మహిళలకు ఆర్థిక స్వావలంబన పెరుగుతుందని ఆక్సిజన్ అసోసియేషన్ సభ్యులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

బెస్ట్ స్కూల్‌గా 'సర్ సివి రామన్' ఎంపిక

ప్రజాశక్తి అమలాపురం

అంతర్జాతీయ స్థాయి ఒలింపియాడ్ ఫౌండేషన్ అయిన సుచిర్ ఇండియా ఫౌండేషన్ సర్ సివి రామన్ స్కూల్ ను 2024 బెస్ట్ స్కూల్ గా ఎంపిక చేశారు. ఈ సంస్థ నిర్వహించిన ఒలింపియాడ్ ఎగ్జామినేషన్స్ లో సర్ సివి రామన్ విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచారు. రాష్ట్ర, జిల్లా స్థాయి ప్రథమ స్థానాలను కైవసం చేసు కోవడంతో ఎపిలో సివి రామన్ స్కూల్ కు బెస్ట్ స్కూల్ అవార్డును ప్రకటించారు. సర్ సి.వి. రామన్ విద్యార్థిని కత్తుల సౌమ్య యంగ్ జీనియస్ అవార్డును, స్టేట్ సెకండ్ థర్డ్ అవార్డులను బి.ధృతి, ఎ.నరసింహ గెలుచుకున్నారు. ఈ నెల 4న హైదరాబాదులో జరిగిన కార్యక్రమంలో బెస్ట్ స్కూల్ అవార్డును స్కూల్ డైరెక్టర్ ఆర్.వేణుగోపాలరావు అందజేశారు.

ఈసందర్భంగా ఆజాద్ పౌండేషన్ అధ్యక్షుడు యల్లమిల్లి ఆజాద్ నాగ సుధా కొండలరావు (కొండ) మాట్లాడుతూ ఎందరో విద్యార్థులను నేడు ఉన్నత స్థితికి తీసుకురావడం లో సర్ సివి.రామన్ కృషి చేసిందని అన్నారు. అనంతరం స్కూల్ డైరెక్టర్ వేణు గోపాలరావును, నాగ సుధా కొండలరావు, సర్ సివి.రామన్ ప్రిన్సిపల్ శ్రీనివాస్ తదితరులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో కర్నీడి ప్రభ, కొత్తపల్లి వంశీ తదితరులు పాల్గొన్నారు.


సివిరామన్ అధినేత వేణుగోపాలరావుకు సత్కారం

పెట్రోల్ బంకుల్లో విజిలెన్స్ తనిఖీలు

ప్రజాశక్తి-అమలాపురం

జిల్లాలోని రాయవరం మండలంలోని సోమేశ్వరం గ్రామం వీర వెంకట సత్యనారాయణ సామిల్, ట్రాన్స్‌పోర్ట్ కంపెనీ(నయరా గతంలో ఎస్సార్) పెట్రోల్ బంక్ ను విజిలెన్స్ అధికారులు, లీగల్ మెట్రాలజీ, రెవెన్యూ సివిల్ సప్లయ్స్ అధికారులతో మంగళవారం తనిఖీ చేశారు. నయారా ఎనర్జీ లిమిటెడ్ ఫ్రాంచైజ్ వారితో ఒప్పందాన్ని రద్దు చేసుకున్న తరువాత కూడా నయరా గతంలో ఎస్సార్ పేరుతో డీలర్ స్టాక్‌ను విక్రయిస్తున్నాడు. సదరు నయారా ఎనర్జీ లిమిటెడ్ ఫ్రాంచైజ్ రద్దు విషయం గురించి జెసికి తెలియజేయలేదు. సదరు పెట్రోల్ బంక్ నందు గల ఎయిర్ మెషిన్ పనిచేయుట లేదు. అగ్నిమాపక యంత్రాలు రీఫిల్ చేయబడలేదు. సివిల్ సప్లయ్స్ అధికారులు సదరు బంక్ నుంచి రెండు నమూనాలు విశ్లేషణ నిమిత్తం సేకరించారు. నయారా ఎనర్జీ లిమిటెడ్ ఫ్రాంచైజ్ వారితో ఒప్పందాన్ని రద్దు చేసుకున్న తరువాత కూడా డీలర్ స్టాక్‌ను విక్రయిస్తున్న కారణంగా స్టాక్ రిజిస్టర్ నిర్వహిం చకపోవడం చేత సివిల్ స్లయిర్స్ అధికారులు, రాయవరం వారు సుమారు రూ. 5,07,715విలువ గల పెట్రోల్ 3158 లిటర్ల డీజిల్ 1686 లీటర్ల స్టాక్‌లను స్వాధీనం చేసుకొని సదరు బంక్ యాజమాన్యం పై 6-ఎ క్రింద కేసు నమోదు చేశారు ఈ సందర్భముగా రీజనల్ విజిలెన్స్ ఎస్‌పి. కెఎస్ఎస్‌వి.సుబ్బారెడ్డి మాట్లాడుతూ రాజమహేంద్రవరం రీజనల్ విజిలెన్స్, ఎన్‌ఫోర్స్‌మెంట్ పరిధిలోని మూడు జిల్లాలలో గల పెట్రోల్ బంకుల యాజమాన్యాలు సంబంధిత సంస్థల నుంచి



పెట్రోల్ బంకు పరిశీలిస్తున్న అధికారులు

అనుమతులు లేకుండా విక్రయాలున చేసినా, బంకుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించకపోయినా, ఫైర్ సేఫ్టీ మెజర్స్ తీసుకోకపోయినా, పెట్రోల్ పంపుల నాజిల్ డెలివరీలో ఎటువంటి అవకతవకలకు పాల్పడిన సదరు యాజమాన్యాల పై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ తనిఖిలిలో విజిలెన్స్ అధికారులు ముత్యాలు నాయుడు, నాగ వెంకట రాజు, విజయ కుమార్, సిఎస్‌డిటి అలిషా పాల్గొన్నారు .

నేరాలు ఘోరాలు

పోక్సో కేసు నమోదు

ప్రజాశక్తి - గండేపల్లి

గండేపల్లిలో ఒక ప్రయివేట్ పాఠశాలలో చదువుతున్న 5 ఏళ్ల బాలికపై ఆటో డ్రైవర్ లైంగిక చర్యకు పాల్పడినట్లు వచ్చిన ఫిర్యాదుపై పోక్సో కేసు నమోదు చేశామని ఎస్ఐ రామకృష్ణ తెలిపారు. బాలికను ఆటోపై రోజూ స్కూలుకు తీసుకెళ్లేవాడు. బాలికపై లైంగిక చర్యకు పాల్పడుతున్నట్లు బాలిక తల్లి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామన్నారు. కాకినాడ దిశా పోలీస్ స్టేషన్ డిఎస్‌పి దర్యాప్తు చేస్తున్నారని తెలిపారు.

యువతిని మోసగించిన కేసులో ఏడేళ్ల జైలు

ప్రజాశక్తి-అమలాపురం

యువతిని మోసగించిన కేసులో నిందితునికి ఏడేళ్ల జైలు శిక్ష, రూ.5 వేల జరిమానాను న్యాయమూర్తి విధించారని ఎస్‌పి శ్రీధర్ మంగళవారం తెలిపారు. ఎస్‌పి శ్రీధర్, అమలాపురం టౌన్ సిఐ కె.క్రిస్టోఫర్ తెలిపిన వివరాల ప్రకారం.. అమలాపురం మండలం పేరూరుకు చెందిన ఒక యువతని వన్నెచింతలపూడికి చెందిన పరమట వెంకటేశ్వర దొరబాబు ప్రేమపేరుతో నమ్మించాడు. సిఆర్‌పిఎఫ్ కానిస్టేబుల్‌గా ఉద్యోగం రావడంతో కట్నం ఆశించి, మరో యువతితో పెళ్లికి సిద్ధపడ్డాడు. దీనిపై బాధితురాలు 2019 జనవరి 17న పోలీసులకు ఫిర్యాదు చేసింది. నిందితుడు పరమట వెంకటేశ్వర దొరబాబు, అతని కుటుంబ సభ్యులపై అప్పటి సిఐ సిహెచ్.శ్రీరామకోటేశ్వరరావు కేసు నమోదు చేశారు. దర్యాప్తు చేసి నిందితుని అరెస్ట్ చేసి రిమాండుకు పంపంపారు. తగిన ఆధారాలతో కోర్టులో ఛార్జ్ షీట్ ఫైల్ చేశారు. విచారణ అనంతరం నేరం రుజువు కావడంతో న్యాయమూర్తి వై.బెన్నయ్య నాయుడు నిందితునికి 7 ఏళ్లజైలు, రూ.5వేల జరిమాని విధిస్తూ తీర్పు చెప్పారని తెలిపారు.

ఐదు మద్యం సీసాలు స్వాధీనం

ప్రజాశక్తి-ఆత్రేయపురం

మండలంలోని ర్యాలీ గ్రామంలో నిబంధనలకు విరుద్ధంగా మద్యాన్ని విక్రయిస్తున్నారనే సమాచారంతో ఎస్ఐ ఎస్.శ్రీనివాసు మంగళవారం సిబ్బందితో దాడి చేశారు. ఈ దాడిలో ఇందుకూరి కృష్ణంరాజును అదుపులోకి తీసుకున్నారు. అతని నుంచి రూ.765 విలువ చేసే 5 మద్యం సీసాలు స్వాధీనం చేసుకున్నారు. ఈ మేరకు కేసు నమోదు చేశామని ఎస్ఐ తెలిపారు.

మద్యం విక్రయిస్తున్న వ్యక్తి అరెస్ట్

ప్రజాశక్తి-రామచంద్రపురం

కె.గంగవరం మండలం యర్రపోతవరంలో మద్యం విక్రయిస్తున్న వ్యక్తిని అరెస్టు చేశామని ఎస్ఐ జానీ బాషా తెలిపారు. యర్రపోతవరం శివారు ఖాళీస్థలం వద్ద అదే గ్రామానికి చెందిన దండుప్రోలు ఈశ్వరరావు అక్రమంగా మద్యం విక్రయిస్తున్నాడు. అతన్ని అరెస్టు చేసి, 20 మద్యం సీసాలు స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేశామన్నారు.

మద్యం తరలిస్తున్న ఇద్దరు అరెస్ట్

ఉప్పలగుప్తం కారులో మద్యం తరలిస్తున్న ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకుని వారిని మద్యం సీసాలను స్వాధీనం చేసుకున్నామని ఎస్ఐ,కె.ఎం జోషి తెలిపారు. ఆయన తెలిపిన వివరాలు ఇవి. వాహనాల తనిఖీల్లో భాగంగా మంగళవారం భీమనపల్లిలో ఫ్లయింగ్ స్క్వాడ్ తనిఖీలు నిర్వహించామన్నారు. తనిఖీల్లో స్విఫ్ట్ కారులో తరలిస్తున్న 90 ఎంఎల్ 192 మద్యం బాటిళ్లు, 750 ఎంఎల్ 10 మద్యం ఫుల్ బాటిళు 500 ఎంఎల్ 96 బీరు బాటిళ్లు స్వాధీనం చేసుకుని కారు సీజ్ చేశామని, మద్యం తరలిస్తున్న ఇద్దరు అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేశామన్నారు.

విద్యుదాఘాతంతో వ్యక్తి మృతి

ప్రజాశక్తి-కాట్రేనికోన

చెయ్యేరు కొమ్మాయిచెరువు గ్రామంలో విద్యుదాఘాతానికి గురై పెద్దింశెట్టి ధనరాజు(30) మృతి చెందాడు. స్థానికులు తెలిపిన వివరాల మేరకు ధనరాజు వడ్రంగి పనిచేస్తూ జీవిస్తున్నాడు. విధుల్లో భాగంగా మంగళవారం తన పనిముట్లకు విద్యుత్ కనెక్షన్లను ఇస్తున్న సమయంలో విద్యుదాఘాతానికి గురై మృతి చెందాడు. ఘటనా స్థలాన్ని పోలీసులు పరిశీలించారు. మృతదేహాన్నిపోస్టుమార్టం నిమిత్తం ముమ్మిడివరం ఏరియా ఆసుపత్రికి తరలించారు. దీనిపై కేసు నమోదు చేశామని ఎస్ఐ నాగేశ్వరరావు తెలిపారు.

ఆర్థిక ఇబ్బందులతో వ్యక్తి ఆత్మహత్య

ప్రజాశక్తి - రాజానగరం

ఆర్థిక ఇబ్బందులతో వ్యక్తి ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ ఘటన నరేంద్రపురంలో చోటు చేసుకుంది. గ్రామానికి చెందిన మద్దూరి శ్రీను(45) సైకిల్‌పై పండ్ల వ్యాపారం చేసుకుంటూ జీవనం సాగించేవాడు. ఇటీవల అప్పు చేసి వరికోత మిషన్‌ను కొనుగోలు చేశాడు. దాన్ని అద్దెకు ఇస్తుండేవాడు. వాయిదాలు కట్టలేక అప్పులపాలయ్యాడు. ఈ నేపథ్యంలో మనస్తాపానికి గురై ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. మతునికి భార్య, కుమారుడు, కుమార్తె ఉన్నారు. మృత దేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. సిఐ కాశీ విశ్వనాథ్ కేసు దర్యాప్తు చేస్తున్నారు.

రోడ్డు ప్రమాదంలో యువకుని మృతి

ప్రజాశక్తి-నల్లజర్ల

నల్లజర్ల 16వ నెంబరు జాతీయ రహదారిపై ముగ్గురు యువకులు రోడ్డుపై వెళ్తూ డివైడర్‌ను ఢీకొన్నారు. ఈ ప్రమాదంలో యవకుడు మృతి చెందాడు. ఇద్దరి పరిస్థితి విషమంగా ఉంది. వారిని తాడేపల్లిగూడెం ప్రభుత్వాసుపత్రికి 108లో తరలించారు బాధితులు కృష్ణా జిల్లా కంకిపాడుకు చెందిన వారిగా గుర్తించారు. మద్యం మత్తులో అధిక స్పీడుతో వెళ్లడంతో ఈ ప్రమాదం జరిగిందని ప్రాథమికంగా పోలీసులు నిర్ధారించారు. ఈ మేరకు కేసు నమోదు చేశామని తెలిపారు.

యువతి అదృశ్యంపై ఫిర్యాదు

ప్రజాశక్తి - సీతానగరం

బొబ్బిలంక గ్రామానికి చెందిన యువతి అదృశ్యంపై సోమవారం సీతానగరం పోలీస్ స్టేషన్లో ఆమె తల్లి ఫిర్యాదు చేసింది.. బొబ్బిలంకకు చెందిన బాలిక రాజమహేంద్రవరంలో ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం పరీక్ష రాస్తుంది. చివరిరోజు పరీక్ష నిమిత్తం రాజమండ్రి వెళ్లి తిరిగి ఇంటికి రాలేదు. దీనిపై తల్లి మరియమ్మ ఫిర్యాదు చేసింది. ఈ మేరకు కేసు నమోదు చేశామని ఎస్ఐ రామకృష్ణ తెలిపారు.



జి.వేమవరం నల్లవారిమెరకలో అంగన్‌వాడీకేంద్రంలో అవగామన కల్పిస్తున్న జె.మీనాక్షి

అంగన్‌వాడీ కేంద్రంలో అవగాహనా సదస్సు

ప్రజాశక్తి-ఐ.పోలవరం

గుత్తెనదీవి సెక్టార్ పరిధిలో జి.వేమవరం గ్రామ పంచాయతీ పరిధిలో ఉన్న నల్లవారి మెరకలో ఉన్న 311నెంబర్ గల అంగన్‌వాడీ కేంద్రం వద్ద మంగళవారం పౌష్టికాహారం గురించి గర్భిణులు, బాలింతలకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఐసిడిఎస్ విస్తరణ అధికారి జె.మీనాక్షి హాజరైనారు. అంగన్‌వాడీ కేంద్రంలో పౌష్టికాహార సరుకులను ప్రదర్శించారు. ఈ సందర్భంగా పోషకవిలువలు కోసం తల్లులకు వివరించారు. సీమంతాలు, అన్న ప్రసన్న, అక్షరాభ్యాసం నిర్వహించారు. కార్యక్రమంలో ఎంఎల్‌హెచ్‌పిఆర్.ప్రియాంక, బి.బేబి రాణి, ఎ.లక్ష్మి, ఆశా కార్యకర్తలు,పాల్గొన్నారు. **కాట్రేనికోన** అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా గర్భిణులు, పాలిచ్చే తల్లులు, కిషోర్ బాలికలు విధిగా పోషకాహారాన్ని తీసుకోవాలని ముమ్మిడివరం ఐసిడిఎస్ సిడిపిఒ ఐ.విమల సూచించారు. మంగళవారం కందికుప్ప సెక్టార్ పరిధిలోని పెదచెరువు అంగన్వాడి కేంద్రంలో పోషణ పక్వాడా కార్యక్రమాన్ని ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా వివిధ రకాల పోషక ఆహారాలను ప్రదర్శించారు. పోషకాహార లోపం, పరిసరాల పరిశుభ్రత, చేతులు శుభ్రపరచుకోవడం, యోగా తదితర అంశాలపైఅవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ సూపర్‌వైజర్లు సిహెచ్.జయవాణి, కెవివిఎస్. తులసి కుమారి, ఆశ, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

నేడు విగ్రహ పునఃప్రతిష్ఠాపన

ప్రజాశక్తి-ఆలమూరు

మడికి శివారు చిలకలపాడులో నిర్మించిన కోదండరామస్వామి ఆలయంలో విగ్రహాల పున్ణప్రతిష్ట బుధవారం జరగనుంది. శిథిలావస్థలో ఉన్న ఈ రామాలయాన్ని తొలగించి పునర్నిర్మించారు. రెండు రోజుల నుంచి పూజా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. బాదంపూడి సత్యనారాయణ శర్మ ఆధ్వర్యంలో ఈ విగ్రహ పున: ప్రతిష్ట కార్యక్రమం నిర్వహించనున్నారు.ఆలయ ప్రారంభోత్సవం సందర్భంగా బుధవారం అన్న సమారాధన నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ వారు పేర్కొన్నారు.

వైసిపికి ప్రజలే అండ : ఎంఎల్‌సి తోట

ప్రజాశక్తి-మండపేట



సమావేశంలో మాట్లాడుతున్న ఎంఎల్‌సి తోట

వైసిపి ప్రభుత్వం రాష్ట్ర ప్రజలను ముందుకి సాగుతుంటే కొన్ని పార్టీలు పొత్తులే వారి అజెండాగా ముందుకెళున్నాయని ఎంఎల్‌సి తోట త్రిమూర్తులు అన్నారు. మంగళవారం స్థానిక వైసిపి కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ ప్రజలు ఎవరి పక్షాన ఉన్నారనేది మరో రెండు నెలల్లో తేలనుందన్నారు. సిఎం జగన్ సిద్ధం పేరుతో నిర్వహించి సభలకు ప్రజలు ఏవిధంగా వచ్చారో మనం చూశామన్నారు. అయితే కొన్ని పార్టీలు ప్రచారానికి కూడా కిరాయి ఇచ్చి ప్రజలను తీసుకెళ్తున్నారన్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి మీద వ్యతిరేకత ఉంటే అన్ని పార్టీలు కలిసికట్టుగా ఎందుకు పోటీ చేస్తున్నాయని ప్రశ్నించారు. ఢిల్లీ వెళ్లి ప్రధాని మోడీ దర్శనం కోసం ఎదురుచూశారన్నారు. ప్రజా ప్రతినిధులు ప్రజలకు అండగా నిలవాలన్నారు. సమావేశంలో జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షులు వేగుళ్ళ పట్టాభి రామయ్య చౌదరి, ఎంపిపి ఉండమట్ల వాసు, వైసిపి రాష్ట్ర కార్యదర్శిలు దూలం వెంకన్న బాబు, రెడ్డి రాజబాబు, వల్లూరి రామకృష్ణ, యారమాటి వెంకన్న బాబు, సాధనాల శివ భగవాన్, పులగం శ్రీనివాస్ పాల్గొన్నారు.

పోలింగ్ బూత్‌లో పనులపై పర్యవేక్షణ

ప్రజాశక్తి-అంబాజీపేట

మండలంలో పోలింగ్ బూత్ నెం 46/111 మరియు 46/115 ఎంపిపి పాఠశాల నాడు - నేడు పనులపై మండల విద్యాశాఖ అధికారులు ఎంఇఒ-1 కె. వెంకటేశ్వరరావు, ఎంఇఒ-2 మోకా ప్రకాష్ లు మంగళవారం పర్యవేక్షించారు. టాయిలెట్ నిర్మాణం పూర్తి చేయడం జరిగిందని విద్యుద్దీకరణ, ఇనుప గ్రిల్స్, వెటిఫైడ్ టైల్స్, ఫ్లోర్ నవీకరణ పనులు జరుగుతున్నాయన్నారు. నిరంతరం నాడు-నేడు పనులను పర్యవేక్షిస్తూ సకాలంలో పూర్తి చేసేందుకు కృషి చేస్తున్నామని ఎంఇఒలు అన్నారు. మండల ఇంజినీరింగ్ అధికారి వి.నాగేశ్వరరావు, అసిస్టెంట్ ఎం.హరిక నిర్మాణ పనులు పర్యవేస్తున్నారు.

స్ట్రాంగ్ రూమ్‌ల పరిశీలన

ప్రజాశక్తి -అమలాపురం

అమలాపురం జెడ్‌పి హైస్కూల్లో టెన్త్ విద్యార్థులు రాసిన పరీక్ష పేపర్లను భద్రతపరిచే స్ట్రాంగ్ రూమ్‌లను ఎస్‌పి ఎస్.శ్రీధర్, డిఇఒ కమలకుమారి, పట్టణ సీఐ కె.క్రిస్టఫర్ పరిశీలించారు. అనంతరం సిబ్బందికి సూచనలు చేశారు.



బి.దొడ్డవరం లో నివాసాల చెంత ఇటుక బట్టీలు పరిశీలిసున్న డిపిఒ కృష్ణకుమారి

ఇటుక బట్టీల తొలగింపుపై డిపిఒ పరిశీలన

ప్రజాశక్తి -మామిడికుదురు

బి.దొడ్డవరంలో నివాసాల మధ్య ఇటుక బట్టీల కాలుష్యం స్పందన, జగనన్న కు చెబుదాం ఫిర్యాదులపై డిపిఒ కృష్ణ కుమారి మంగళవారం పరిశీలించారు ఈ విషయమై బట్టీ యాజమాన్యానికి నోటీస్ ఇచ్చారు. ఇళ్ల సూర్యనారాయణ మూర్తి జిల్లా కేంద్రం లో స్పందనలో జనవరిలో ఫిర్యాదు చేశారు. నివాసాల చెంత పొగ కాలుష్యంతో అనారోగ్యం పాలవడు తున్నామని, బట్టీలు తొలగింపు చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు చేశారు. వారు రెవెన్యూ, పంచాయతీ అధికారులకు సమస్య పరిష్కరించాలని ఆదేశించారు గత ఏడాది నవంబర్‌లో రాయుడు వెంకటేశ్వరరావు జగనన్నకు చెబుదాంకు అర్జీ పంపించారు. సిఎం కార్యాలయం లో నమోదు చేయబడి తహశీల్దార్‌కు పరిష్కారం కొరకు పంపించారు. దీనిపై కాలుష్యం నియంత్రణ మండలి దృష్టి సారించాలని స్థానికులు విన్నవిస్తున్నారు. డిపిఒ వెంట ఇపిఆర్‌డి అడబాల శ్రీనివాసరావు, సర్పంచ్ సిహెచ్ శివరామ సుబ్రహ్మణ్యం, కార్యదర్శి పట్టిలింగం తదితరులు ఉన్నారు.

భద్రతా వైఫల్యంపై విచారణకు డిమాండ్

ప్రజాశక్తి-అమలాపురం

చిలకలూరిపేటలో ఇటీవల జరిగిన 'ప్రజాగళం" సభ భద్రతలో నిర్లక్ష్యం వ్యవహరించిన పోలీస్ ఉన్నతాధికారులపై చీఫ్ ఎలక్షన్ కమిషన్ చర్యలు తీసుకోవాలని అమలాపురం నియోజకవర్గం టిడిపి ఇంచార్జి మాజీ ఎంఎల్‌ఎ అయితాబత్తుల ఆనందరావు డిమాండ్ చేశారు. మంగళవారం అమలాపురంలో ఆయన మీడియాతో మాట్లాడారు. లక్షలాది మంది జనం తోసుకొస్తుంటే నియంత్రించవలసిన పోలీసులు చోద్యం చూడటం దేనికి సంకేతమని ప్రశ్నించారు. పోల్స్ ఎక్కిన వారు దిగాలని, వారిని స్థానిక పోలీసులు నియంత్రించాలని స్వయంగా ప్రధాని చెప్పారంటే పోలీసుల వైఖరి ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చు అని అన్నారు. సమావేశంలో టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి మెట్ల రమణబాబు, తెలుగుయువత రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి దంతులూరి శ్రీనివాసరాజు, టిడిపి ఎస్సీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పొలమూరి ధర్మపాల్ తదితరులు పాల్గొన్నారు.

విచారణ చేపట్టి చర్యలు తీసుకోవాలి

కొత్తపేట చిలకలూరిపేటలో జరిగిన ప్రజాగళం సభ భద్రతా వైఫల్యాలపై విచారణ చేపట్టాలని తద్వారా తగు చర్యలు తీసుకునేలా ఎన్నికల సంఘం దృష్టి సారించాలని కొత్తపేట నియోజకవర్గ ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి బండారు సత్యానందరావు అన్నారు. కొత్తపేట మండలం వాడపాలెం సత్యానందరావు గారి నివాసం వద్ద జరిగిన మీడియా సమావేశంలో ఆయన పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ ప్రధాని పాల్గొనే సభకే ఇంత నిర్లక్ష్యం ఉంటే సాధారణ ప్రజల పరిస్థితి ఏంటని ప్రశ్నించారు. ఈకార్యక్రమంలో కంఠంశెట్టి శ్రీనివాసరావు, ముత్యాల బాబ్జి, కప్పల సునీల్, యల్లమిల్లి జగన్మోహన్, కాస సాగర్, బండారు వీరబాబు, చీకరమిల్లి లవరాజు, చిక్కం హనుమంత తదితరులు పాల్గొన్నారు.

112 కేంద్రాల్లో టెన్త్ పరీక్షలు

ప్రజాశక్తి-ముమ్మిడివరం

జిల్లా వ్యాప్తంగా పదో తరగతి పరీక్షల్లో భాగంగా మంగళవారం 112 పరీక్షా కేంద్రాల్లో ప్రశాంతంగా పరీక్షలు జరిగాయని డిఇఒ ఎం.కమల కుమారి తెలిపారు. మొత్తం 19141 మంది విద్యార్థులకు గాను 18799 మంది విద్యార్థులు హాజరుకాగా 341 మంది గైర్హాజర్ అయ్యారన్నారు. జిల్లా వ్యాప్తంగా ఆర్‌జెడి జి.నాగమణి 5 పరీక్ష కేంద్రాలను, డిఇఒ ఎం.కమల కుమారి 6 పరీక్ష కేంద్రాలను, అసిస్టెంట్ కమిషనర్ ఎం.సురేష్ 4 పరీక్షా కేంద్రాలను, డివైఇఒ ఫణి 8 పరీక్ష కేంద్రాలను మరియు ఫ్లయింగ్ స్క్వాడ్ 29 పరీక్ష కేంద్రాలలో తనిఖీలు చేశారన్నారు. అలాగే ముమ్మిడివరం మండలంలో పదో తరగతి పరీక్షలు ఐదు పరీక్ష కేంద్రాల్లో హిందీ పరీక్షకు సంబంధించి 733 మంది విద్యార్థులకు గాను 723 మంది హాజరు కాగా 10 మంది విద్యార్థులు గైర్హాజర్ అయినట్లు ఫ్లయింగ్ స్క్వాడ్ అధికారి ఎం. రామచంద్రరావు తెలిపారు. **మామిడికుదురు** మామిడికుదురు మండలంలో 2వ రోజైన మంగళవారం హిందీ పరీక్షకు 14మంది బాలురు 14మంది బాలికలు గైరాజరైనారని విద్యాశాఖాదికారి లక్ష్మీనారాయణ తెలిపారు 6 కేంద్రాల్లో 537మంది బాలురు,512మంది బాలికలు పరీక్షల రాశారన్నారు.



సమీక్ష సమావేశంలో మాట్లాడుతున్న ఆర్‌డిఒ జివివి.సత్యనారాయణ

వాడపల్లి వెంకన్న కల్యాణం ఏర్పాట్లపై సమీక్ష

ప్రజాశక్తి-ఆత్రేయపురం

వాడపల్లి వేంకటేశ్వరస్వామి వారి కల్యాణోత్సవాల నిర్వహణపై కొత్తపేట రెవెన్యూ డివిజనల్ అధికారి జివివి.సత్యనారాయణ అధ్యక్షతన సంబంధిత శాఖల అధికారులతో దేవస్థాన కార్యాలయంలో మంగళవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ వచ్చే నెల 18 తేదీ నుంచి నుంచి వారం రోజుల పాటు జరిగే వెంకటేశ్వర స్వామి కల్యాణానికి సంబంధించి యాత్రికులకు అసౌకర్యం లేకుండా ఏర్పాట్లు చేయాలన్నారు. అధికారులంతా సమన్వయంతో పని చేయాలన్నారు. మండల పంచాయతీ విస్తరణ శ్రీనివాస్ మాట్లాడుతూ యాత్రికులకు ఇబ్బంది తలెత్తకుండా 50 మంది పారిశుధ్య కార్మికులతో శానిటేషన్ చేయిస్తాన్నారు. ఆర్‌టిసి అధికారి మాట్లాడుతూ యాత్రికలకు ఇబ్బందులు లేకుండా ప్రత్యేక బస్సులు నడుపుతున్నట్టు తెలిపారు. సిఐ రామకుమార్ మాట్లాడుతూ భక్తులు భద్రత దృష్ట్యా పటిష్ట బందోబస్తు భారీ గేట్స్ ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. యాత్రికులకు కల్పించవలసిన సౌకర్యాలపై పలు శాఖల అధికారులు ఆర్‌డిఒ వివరించారు. కార్యక్రమంలో దేవదాయ శాఖ జిల్లా ఎసి రామలింగేశ్వరరావు, ఆలయ డిప్యూటీ కమిషనర్ భూపతి రజు కిషోర్ కుమార్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు

సిఫార్సు లేఖలకు అనుమతి లేదు

సార్వత్రిక ఎన్నికలకు పురస్కరించుకుని ఎన్నికల కమిషన్ కోర్టను అమలు చేయడం లో భాగంగా వాడపల్లి వెంకన్న ఆలయంలో ప్రజా ప్రతినిధుల సిఫార్సు లేఖలు . విఐపి దర్శనములు లఘు దర్శనములు సిఫారసు లేఖలు పూర్ణ కుంభ స్వాగతములు ఆలయ మర్యాదలు నిలుపుదల చేస్తున్నట్లు ఆలయ డిప్యూటీ కమిషనర్ భూపతి రాజు కిషోర్ కుమార్ మంగళవారం ఒక ప్రకటన తెలియజేశారు ఈ విషయాన్ని భక్తులు గమనించి ఆలయ సిబ్బందికి సహకరించాలన్నారు.

ఐక్యంగా ముందుకు సాగుదాం : గొల్లపల్లి

ప్రజాశక్తి-రాజోలు



సమావేశంలో మాట్లాడుతున్న గొల్లపల్లి సూర్యారావు

నియోజక వర్గంలో వైసిపి శ్రేణులంతా ఐక్యంగా ముందుకు సాగి వచ్చే ఎన్నికల్లో పార్టీ విజయమే లక్ష్యంగా పనిచేయాలని రాజోలు వైసిపి ఎంఎల్‌ఎ అభ్యర్థి గొల్లపల్లి సూర్యారావు అన్నారు. మంగళవారం రాజోల మండలంలోని ని వైసిపి జిల్లా కోశాధికారి దార్ల పెదబాబు ఇంటి వద్ద మండల పార్టీ అధ్యక్షుడు కట్టా శ్రీనివాస్ అధ్యక్షతన రాజోలు మండల శాఖ సమావేశం జరిగింది. గొల్లపల్లి సూర్యారావు పాల్గొని మాట్లాడుతూ పార్టీ కార్యకర్తలు ఇంటింటికీ వెళ్ల సీఎం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలని కోరారు. ప్రతి పక్షాల విమర్శలకు దీటుగా సమాధానం ఇవ్వాలని సూచించారు. సిఎం జగన్ అమలు చేసిన సంక్షేమ పథకాలు ప్రజల గుండెల్లో నిలిచిపోయాయన్నారు. అంతా ఐకమత్యంతో కలిసి రానున్న ఎన్నికల్లో రాజోలు నియోజకవర్గంలో వైసిపి జెండా ఎగరవేయాలన్నారు. తాను పార్టీలకి అతీతంగా అనేక అభివృద్ధి పనులు చేశానని ప్రతి కార్యకర్తకు అండగా ఉంటానని తెలిపారు. కార్యక్రమంలో జెడ్‌పిటిసి సభ్యురాలు మట్టా శైలజా, ఎఎంసి ఛైర్మన్ గుబ్బల రోజా రమణి, రాజోలు సర్పంచ్ రేవు జ్యోతి, నెడ్ క్యాప్ డైరెక్టర్ పాటి శివకుమార్,కంచర్ల శేఖర్, తెన్నేటి కిషోర్, కోటిపల్లి ఎస్తెర్ రాణి, బండారు కాశీ పలువురు పాల్గొన్నారు.

సిద్ధం సభలో పాల్గొన్న 16 మంది వాలంటీర్లు సస్పెండ్

ప్రజాశక్తి-అంబాజీపేట

ఎన్నికల నియమావళి ఉల్లంఘిస్తూ మండల పరిధిలో మూడు గ్రామాల్లో వైసిపి సిద్ధం ప్రచార సభలో పాల్గొన్న 16 మంది వాలంటీర్ల ను సస్పెండ్ చేస్తూ మంగళవారం అంబాజీపేట ఇన్ చార్జ్ ఎంపిడిఒ కెఎన్‌బివివిఎస్ఎస్ఎస్ వి.లక్ష్మి ఆదేశాలను జారీ చేశారు. సస్పెండ్ చేయబడిన వాలంటీర్లు ఉన్నతాధికారుల ముందస్తు అనుమతి లేకుండా సంబంధిత హెడ్ క్వార్టర్ వదిలి వెళ్లరాదని ఆదేశించారు. మూడు రోజుల లోగా వివరణ ఇవ్వాలని లేని యెడల చర్యలు తీసుకుంటామని అన్నారు.

ఎంపీ బోస్‌ను కలిసిన ఎంఎల్ఎ రాపాక

ప్రజాశక్తి-రామచంద్రపురం

సార్వత్రిక ఎన్నికల సమీపిస్తున్న తరుణంలో రాజోలు ఎంఎల్ఎ రాపాక వరప్రసాదరావు రామచంద్రపురం లో మంగళవారం రాజ్యసభ సభ్యులు పిల్లి సుభాష్ చంద్రబోస్‌ను మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. రాపాకకు వైసిపి తరపున అమలాపురం పార్లమెంటు లోక్‌సభ ఎంపీ అభ్యర్థిగా సీటు లభించడంతో ఆయన రామచంద్రపురంలో బోసును కలుసుకుని మద్దతు కూడగట్టారు. రామచంద్రపురం వైసిపి ఎంఎల్ఎ అభ్యర్థిగా పిల్లి సూర్యప్రకాష్ ఇ క్కడ టిక్కెట్ లభించడంతో వీరు కలయిక ప్రాధాన్యతను సంతరించుకుంది. రామచంద్రపురం పార్టీ కార్యాలయానికి రాపాక వరప్రసాద్ చేరుకోవడంతో బోస్ అనుచరులు ఆయనను సాదరంగా ఆహ్వానించి సన్మానించారు. అమలాపురం లోక్‌సభ స్థానానికి బరిలో ఉన్న రాపాక బోసు, ఆయన కుమారుడు సూర్య ప్రకాష్ ల మద్దతు కోరారు. ఎన్నికల్లో పార్టీ విజయానికి అందరం సమిష్టిగా కృషి చేద్దామని ఈ సందర్భంగా బోస్ రాపాకకు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు పట్టా శ్రీనివాసరావు, మున్సిపల్ చైర్మన్ గాదంశెట్టి శ్రీదేవి, పట్టణ కన్వీనర్ శ్రీధర్ తదితరుల పాల్గొన్నారు.

3 వేల లీటర్ల బెల్లపు ఊట ధ్వంసం

ప్రజాశక్తి - సీతానగరం

మిర్తిపాడు తెల్లగడ్డ శివారులో తొర్రేడు, బుచ్చంపేట గ్రామాల్లో సారా బట్టీలపై సీతానగరం ఎస్ఐ టి.రామకృష్ణ ఆధ్వర్యంలో పోలీసులు దాడులు చేసి 3వేల లీటర్ల బెల్లపు ఊటను ధ్వంసం చేశారు. 110 లీటర్ల సారా, 50 కేజీల బెల్లం 50 కేజీల అమోనియా బస్తా, పాత్రలను స్వాధీనం చేసుకున్నారు. సారా అమ్మ కాలు సాగించినా, రవాణా చేసినా, తయారుచేసినా చర్యలు తప్పవన్నారు.

శాస్త్రవేత్తల సూచనలతో అధిక దిగుబడులు

ప్రజాశక్తి-తాళ్లపూడి

ఆరుగాలం పంటలు పండించే రైతులు శాస్త్రవేత్తల సూచనలతో ఆధునిక సాంకేతిక పద్ధతులతో సాగు చేస్తే చీడల బాధ లేకుండా అధిక దిగుబడులతో ఎక్కువ లాభాలు పొందవచ్చని ఏరువాక కేంద్రం డాక్టర్ చల్లా వెంకట నరసింహారావు అన్నారు. ఆయన వ్యవసాయ శాఖ అధికారులతో మంగళవారం పలు గ్రామాల పరిధిలో దాళ్వా వరి, మొక్కజొన్న పంటలను పరిశీలించారు.